
# వక్రించిన జీవితాలు



ఉద్దనపూడి మంజులారాణి

*సహృదయం, సానుభూతి అంధకార బంధురమైన మానవ జీవితానికి జ్యోత్స్నా కిరణాలు. ఎల్లవేళలా, అందరి విషయంలోనూ మాత్రం కావు. తారతమ్యాలు తెలుసుకొనేవారు లోపించినప్పుడు అవే విష సర్పాలు కాగలవు.*

---

**గంట** గణగణ మోగింది.

వార్డులో ఒక్కొక్క రోగీ తనవంతురాగానే తన కిచ్చిన పాలు, రొట్టెలు, పళ్లు తీసుకుని వ్యథతో కూడినమందహాసం అధరాల మీదికి తెచ్చుకుంటూ పోతున్నారు. వారివెనకనే అక్కడక్కడ ప్రభుత్వ అతిథుల్లాగ కుక్కలు కూడా కాచుకుని తిరుగుతున్నాయి సమయం కోసం. తెల్లటి గౌన్లతో నర్సులు హడావిడిగా వార్డునుంచి వార్డుకు పరుగు తీస్తున్నారు. చేతిలో స్టెతొస్కోపు ధరించి చాలా ఠీవిగా నడుస్తున్నారు మెడికల్ విద్యార్థులు — ఒకరికొకరు చిరునవ్వులతోనే స్వాగతం చెప్పుకుంటూ. విడుదలైన మొదటి రోజు సినిమాకి ఎగబడే జనంకన్న రెండింతలు ఎక్కువగా మందులకోసం హాజరవుతున్నారు. రకరకాల మందులు కలిపెడుతున్నారు. వేలకొలది డాక్టర్లు ప్రశిక్షితు లవుతున్నారు. అయినా మందులకోసం వచ్చేవారి సంఖ్య నానాటికీ పెరుగుతున్నది.


వార్డు బోయ్స్ స్ట్రెచ్చర్ మీద రోగులను ఎమర్జెన్సీ వార్డుకి తీసుకుపోతున్నారు. కొంతమంది రోమియోలు ఒకసారి ఐక్లినిక్కూ, ఇంకోసారి ఛిల్డ్రన్స్ వార్డుకూ తిరుగుతున్నారు




రోజల్లా కష్టించి పని చేశాక వినోద కాలక్షేపానికి సిద్ధమేనా

కాదా? అయితే సానటోజన్ సేవించండి. 95% పాల సత్తువ గలిగి 5 విటమినులతో బలపర్చబడిన బలవర్ధకౌషధము (టానిక్) ఇది ఒక్కటే. సానటోజన్ శరీరప్రకృతిని శక్తివంతంగా ఉత్తేజపరచి, శారీరక మరియు మానసిక అవశక్తులను వృద్ధిపరచ పురికొల్పును.

సానటోజన్ ఆరోగ్యమునకు నవ శక్తులకు అధికసత్తువగల బలవర్ధకౌషధము (టానిక్)




సానటోజన్
అధికసత్తువగల బలవర్ధక టానిక్

GR S 54 TEL


# వక్రించిన జీవితాలు

ఏదో పనున్నట్టు. ఇంచుమించు ఆడవాళ్ళు ఎక్కువగా ఉండే అన్ని వార్డులకూ తిరుగుతున్నారు. అందాన్ని ఆస్వాదించటమే వారి ధ్యాస. బహుశా వారికి అదే పని.

సన్నంగా తెల్లగా ఉండే ఒక నర్సు ఎందుకో గబగబా నడుస్తున్నది; బహుశా శేఖర్ దగ్గరికి కాబోలు! ఇద్దరూ ఒకచోట పని చేస్తున్నారు. ఏదో పని ఉన్నట్టు గబగబా వెళ్ళి శేఖర్ని ముద్దు పెట్టుకుంటుంది. ఆ ఆనందంతో లేడి మాదిరి గంతులు వేస్తూ పరుగు తీస్తుంది. ఇది రోజూ ఆమె చేసేపనే! అందరూ చూస్తూనే ఉంటారు. అయినా వాళ్ళు ఖాతర్ చేయరు. ప్రక్కనుంచి సిస్టర్...సిస్టర్..అనే రోగి పిలుపుకూడా వినిపించదు.

వణుకుతున్న వేళ్ళతో మరచెంబు మర బిగువుగా [illegible] [illegible] పళ్ళు పట్టుకున్నాడు రాజాబాబు. ఆవేదనతో నిండిన అతని నేత్రాలు ఆత్రంగా ఎవరికోసమో ఉండిఉండి ఎదురు చూస్తున్నాయి. తన మంచానికి ఇరువైపులా ఉన్న రోగులు గుడ్లప్పగించి రాజాబాబు వేపు చూస్తున్నారు. "....అరె! పదయింది. ఇంకా రాలేదే రాణీగారు?" అన్నాడు ఒకడు వెటకారంగా. "ఏలే చావు కొట్టేశాడురా ముసిలాడు!" అన్నాడు ఇంకొకడు. ఇంకా అనేక రకాలుగా మాట్లాడుకుంటున్నారు. కొందరు ముసిముసిగా నవ్వుకుంటున్నారు. మరికొందరు ఈర్ష్యగా నవ్వుతున్నారు.

నవ్వులు నాలుగు విధాలు...ఇందుకోసమే కాబోలు—అనుకున్నాడు రాజాబాబు. ప్రక్కనున్నవాళ్ళ తనని ఒళ్ళునిండా కళ్ళు చేసుకుని ఎందుకు చూస్తున్నట్టు? ఏమిటి వీరి బాధ? ఒకళ్ళకోసం ఎందుకు వీళ్ళింత బాధ పడతారు? తనలో వారికి కనిపించే వింతేమిటి? బహుశా తన బట్టతల చూసి కాబోలు. తనకూ ఒకప్పుడు చక్కటి ఉంగరాల జుత్తు ఉండేది. చక్కగా అద్దం ముందుకూర్చుని గంటలకొలదీ తన ప్రతిబింబాన్ని చూస్తూ దువ్వుకునేవాడు. దువ్వుకుంటూ నవ్వుకునేవాడు. పెళ్లయిన కొత్తలో శైలజ తనకు ముస్తాబు చేసేది చంటి పిల్లాడు మాదిరి. అద్దంముందు కూర్చోబెట్టి, తన ఉంగరాల జుత్తును తనే దువ్వేది. తన హైకి కొత్త రకంగా ముడివేస్తూ ముద్దు పెట్టుకునేది. ఆ ఆనందంలో ఏదో తియ్యని, కమ్మని అనుభూతి ఉండేది. "మిమ్మల్ని ఇలా సింగారించి పంపుతే, ఎందుకో నాకే భయం వేస్తోంది. త్రోవలో ఏ చిన్నదయినా మిమ్మల్ని చూసి వలచి, వలపించుకుంటే ఈ శైలజ గతి ఏలేగా!" అనేది నవ్వుతూ శైలజ. గతజల సేతు బంధనం కదా అని చిరునవ్వు నవ్వాడు రాజాబాబు. ఈ రోజున తనని అందరూ రాజాబాబు

అంటున్నారు. తన శైలజ తనని 'రాజా' అని ఎంత ముద్దుగా పిలిచేది! పెళ్ళిలో తలుపులు దగ్గర పేర్లు చెప్పేటప్పుడు తొలిసారిగా తను "రాజా, తలుపు తీయరూ? నేను మీ శైలని" అంది. శైలజ గుర్తుకు వచ్చేసరికి రాజాబాబు మొహంలో భయం, బెరుకుదనం పోయి ఉల్లాసం వచ్చింది. ఆ రోజు బుధవారం. కొద్దిగా చలిగా ఉంది. తెల్లటి వెన్నెల, ప్రశాంతమయిన మనసులా చుట్టు ప్రక్కల అలికిడే లేదు; కొంచెం దూరంలో సముద్రపు హోరు తప్ప. తెల్లటి చల్లని వెన్నెల్లో తన ఒళ్లో శైలజ తల. చల్లని సన్నజాజుల పరిమళం. ఎన్ని యుగాల అనుభవం కలిగింది తనకి! అలా ఎన్ని కోట్ల సంవత్సరాలు బ్రతుకుతే మట్టుకు విసుగు వస్తుందా? కాలం ఆగిపోతే బాగుండు ననిపిస్తుంది. ఎలా నిలుస్తుంది కాలం? తను ఆఫీసు నుంచి వచ్చి పాంట్లో బొటన్లు విప్పుకుంటూ, 'శైలా' అని పిలిచేసరికి ఒక్క దూకులో బంగారు తీగెలా వచ్చేది. లోకంలోని ఊహలన్నీ తను సొత్తుగా చేసుకుని తను అనురాగ రాగాలాపనతో, భావవేగంతో జీవితాన్ని మృదుమధురంగా గడిపారు. కొన్ని వాసంత సమీరాలు వారిని లాలించాయి. కొన్ని హేమంత తుషారాలు ఎదురించి ఓడిపోయాయి.

* * * *

ఇంతలో చిరుగాజులమోత, పువ్వులాంటి చిన్నినవ్వు, రాజాబాబు ఊహాలోకాన్ని చెదరగొట్టాయి. కళ్ళు తెరచి తల మీదకెత్తి చూసే సరికి ఆకృతి దాల్చిన అనంత తేజోరాశిలా ఒకామె నిలబడిఉంది. అతని కళ్ళు ఆనందంతో విప్పారాయి. వదనం వికసించింది. ఆమె! ఆమే వచ్చింది. తనంతవరకూ ఎవరికోసం నిరీక్షించాడో, ఆ యువతి తన ఎదుట నిలబడింది. ఇరవై ఏళ్ల నిండు యౌవనంతో, పసిమి ఛాయల నిగారింపుతో, కదిలీ కదలని మందారాల్లాంటి పెదిమలతో, సృష్టిలోని అనంతమైన వెలుగునంతా పొదువుకున్న విశాల నయనాలతో; ముత్యాలూ, కర్పూరం కలిపి విరజిమ్మే చిరునవ్వుతో, అజంతా శిల్పంలా నిలబడి ఉంది సుశీల.

ఆమెతో అతనికి చాలా పనిఉంది. ఆనందంతో అతని కళ్ళు చెమర్చాయి. బల్లమీద చెంబు, తలుపు ప్రక్కనున్న సంచీ ఎవరూ చూడకుండా ఆమె చేతి కందించాడు. రాజాబాబు మనసు తేలికపడింది. ఆమె దూరంగా కనుమరుగైంది. సుశీల ఆ ఆస్పత్రిలో పనిచేసే మనిషి. రాజాబాబు క్షయరోగి. తన ఎడమ భుజం మీదుగా తల తిప్పి చూశాడు రాజాబాబు. ప్రక్కనున్న రోగి దగ్గుతూ, ఆయాసపడుతూ తనని చూడటానికి వచ్చిన బంధువులతో చేతులాడిస్తూ తనగురించే చెబుతున్నాడు. అవతల ప్రక్క రోగి, ఆ బంధువూ చాలా కుతూహలంగా వింటున్నారు. ఎందుకో వీరికింత అమాయ. మరచిపోయిన ఆలోచనని మళ్ళీ మనసులోకి తెచ్చుకున్నాడు. నిజానికి తనక్కడ ఉండి ఎన్నో అవినీతికార్యాలు చూస్తున్నాడు. డాక్టర్లతో హాస్యాలాడే నర్సులు, రోగులను చూసే మిష మీద వచ్చి, అక్కడ నుంచి ప్రేమ వ్యవహారం ప్రారంభించే రోమియోలు, రోగులకు సాయం వచ్చిన స్త్రీలపై వార్డు బోయిస్ జరిపే అత్యాచారాలు..... ఇవన్నీ ఎవరికీ అక్కర్లేదు. కనీసం పట్టించుకోరు కూడా! ఆస్పత్రి అంటే నరకానికి మారు పేరని చాలామందికి తెలీదు. తనక్కడ సుమారుగా సంవత్సరం నుంచి రోగిగా ఉన్నాడు. సుశీల తను వచ్చినప్పటినుండి తనని ఎరుగును. సుశీల నిజంగా సౌశీల్యవతి. కాని ఆ మంచిని ఎవ్వరూ చూడలేరు.

ఆ రోజు శనివారం. దీపావళి ఇంకా రెండు రోజులే ఉంది. ద్వారంవైపు ఆత్రంగా చూస్తున్నాడు రాజాబాబు. ఆరోజు అతని హృదయం ఆందోళనగా ఉంది. టంగున తొమ్మిది గంటలు కొట్టింది గడియారం. సుశీల ఇంకా రాలేదు. బహుశా ఈ రోజు రాదేమో! ఆ ఆలోచన రాగానే అతని మొహం వెల్లబడింది. ఆమే గనక రాకపోతే తన గతి ఏమయేదో? ఆలోచనతో మథనపడుతున్న అతని కళ్ళనుంచి వెచ్చటి రెండు కన్నీటి బిందువులు రాలాయి. నీటికే గనక బలం ఉన్నట్లయితే, బాధతో, ఆవేదనతో కుమిలే తన హృదయపు లోతులనుంచి వచ్చిన ఆ రెండు కన్నీటి బిందువులు రెండు మహా సముద్రాలై ఈ అవినీతిని తమ అగాథంలోనికి ముంచుకుపోయేవి. నిస్పృహతో భారంగా తెరచిన అతని కళ్ళకు దేవతలా ప్రత్యక్షమయింది సుశీల. ఆమె చేతిలోని ప్యాకెట్ తనవైపే చూస్తున్నది. ఆ క్షణంలో అతని మనస్సు హిమాలయాలను అధిగమించింది. సముద్రంలోని తరంగాలు ఉవ్వెత్తుగా లేచి తిరిగి పడసాగాయి. ఆ పారవశ్యంలో అతని కండ్లనుంచి ఆనంద స్రవంతి కన్నీరుగా జారింది. తను చేయాలనుకున్న ఆమాత్రపు చిన్న పని సుశీల సాయంతో చేయగలిగాడు. "నేను చెప్పినవన్నీ తెచ్చేవా సుశీలా?" అని అడిగాడు. "తెచ్చాను బాబాయ్! తరువాత ఏం చేయాలో చెప్పండి?" అని అడిగింది సుశీల. ఇవి సరిగ్గా సోమవారానికి అక్కడకు వెళ్ళాలి. లక్ష్మి, బాబు, విజయ అని చూసుకుని ఎంతో సంతోషిస్తారు. ఆ చిరునవ్వులు చిందే ఆ మోములు ఒక్కసారి అతని కళ్ళకు కట్టినట్లు అగుపించాయి. రాజాబాబు కళ్ళల్లో ఏదో వింత వెలుగు వచ్చింది. ఆ ఆనందంలోనే తలగడా క్రిందనుంచి రెండు మడత కాగితాలు తీసి సుశీల చేతిలో ఉంచాడు. పోస్టాఫీసుకు పోయి ఆ చిరునామాకి పంపమన్నాడు రాజాబాబు. సుశీల ముందుకు పోయింది. ఆమె వెళ్ళిన వంకే చూస్తూ ఆనందాశ్రువులను తుడుచుకున్నాడు రాజాబాబు. తన శైలజకి మాత్రం ఏమీ పంపలేకపోయాడు. అయినా శైల తనను అపార్థం

(తరువాయి 45వ పేజీలో)

## నాకాస్

నేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవసరంలేదు. ఈవ్యాధి నిర్మూలనకుగాను 30 సం.ల పరిశోధనా ఫలితముగా లభ్యపరచుకొనబడి పరమహంస క్రియలగు మూలికలతో తయారైన ఆయుర్వేదవుషధం. ఎంత మొండివ్యాధికైనను తక్షణమే బాధ నివారింపజేయుటయే గాక కొంత కాలము సేవించిన తిరిగి చూపెట్టదు.

8 ఔ. సీసా రు. 3—75. పోస్టేజి ప్రత్యేకము

ఇండియన్ మెడిసన్‌హౌస్,

విజయవాడ—2.

## నారసింహ లేహ్యం

బంగారు చేరినది. మేహము, నిస్త్రాణ, నిస్సత్తువను హరించి వీర్యవృద్ధిని, బలమును, రక్తవృద్ధిని కలిగించును.


20 తు డబ్బీ రు. 3-8-0.

## రోజాపుష్ప లేహ్యము

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. డబ్బీ రు.1-4-0; పోస్టేజీ రు.1-1-0.

మా క్యాటలాగు, కాలండరు ఉచితం.

ఏ. ఏ. ఏ. అండ్ కో, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.




ఆంధ్రప్రదేశ్ లోని
అన్ని చోట్ల స్టాకిస్టులు కావలయును.

# వక్రించిన జీవితాలు

( 7 వ పేజి తరువాయి)

చేసుకోదు. ఇలాంటి విషయాల్లో చాలా సహనం చూపిస్తుంది. ఒకసారి భోగిపండక్కి పిల్లలందరికీ కొత్త బట్టలు కుట్టించాడు. ఇంట్లో కావలసిన పిండివంటలన్నీ చేయించాడు. కాని శైలజకి కొత్త చీర కొనలేకపోయాడు.

"శైలా! చీర కొనలేదని కోపమా?" అని అడిగాడు ఆ రోజు రాత్రి డాబామీద వెన్నెల్లో.

"కొత్త చీరలో ఏముంది సంతోషం! ఎల్లప్పుడూ మీరు నా దగ్గరే ఉండి, మీ అభిమానంతో, అనురాగంతో 'శైలా' అని పిలుస్తూ ఉంటే నా కదే చాలు. అది ఇచ్చిన ఆనందం ఇవేవీ నా కివ్వలేవు" అని అతని హృదయంలో తల దాచుకుంది.

"శైలా! నే నెంత అదృష్టవంతుణ్ణి" అనుకొన్నాడు రాజు.

శైలజ తన చేతిలో ఉన్న చెయ్యి తీసుకుని చప్పున సిగ్గుతో రెండు చేతుల్లో మొహం దాచుకుంది. ఇద్దరి మధ్యా ఆ నిమిషంలో అందమైన ఆనందంతో నిశ్శబ్దం ఏర్పడింది. వెన్నెల నేలపై పరచుకుపోతూంది. రాజుబాబు మనస్సును మైమరపించింది. తన్మయత్వంతో శరీరం పులకించింది. ఆ వెన్నెల్లో తన గుండెకు చేరగిలబడి కూర్చుంది శైలజ. సిగ్గు తెరలు శైలజ కపోలాలమీద చిందులు త్రొక్కుతూండగా—మలయమారుతపు తాకిడికి ఆమె ముంగురులు చిందరవందర కాసాగాయి.

రేగిన శైలజ ముంగురులు సవరించడానికి పూనుకున్నాడు రాజు. కాని, వాయుతరంగాలు ఆ ముంగురులను స్థిరంగా ఉండనీయడంలేదు. అయినా అతని వ్రేళ్ళు శైలజ కురుల్ని సరి చేస్తూనే ఉన్నాయి. అయితే, వాయువు తాకిడికి గురవుతూన్న ముంగురులు చెలరేగుతూనే ఉన్నాయి.

రాజు తన ప్రయత్నం మానకుండానే, శైలజ శిరోజాలను కుతూహలంగా చూస్తూ, "శైలా! చూశావా! నామమాత్రంగా మనలను సేద దీరుస్తున్న వాయుదేవుడు నీ కురుల్లో ఎలా దాచ్చుకుపోతున్నాడో! అతనికి కూడా నీ కురులంటే ప్రీతి కాబోలు!" అన్నాడు. శైలజ పకపక నవ్వింది. ఆ నవ్వులో వెయ్యి వసంత రాగాలు విరజిమ్మినట్లుగా ఉంది. ఇలాంటి వారి జీవిత రాగ జలధిలో మధుర తరంగాలు వెలలేని మలయసమీరాలు.

"సుశీలా! ఆగు....." సింహ గర్జనలాంటి మేట్రన్ స్వరంతో, అంతవరకూ వేగిరం పోతున్న సుశీల తడబడుతూ నిలబడిపోయింది.

"అయితే ప్రేమ వ్యవహారం చాలవరకూ వెళ్ళిందే! సరే! ఏమిటా బహుమతి.....?" వ్యంగ్యంగా ఉంది మేట్రన్ స్వరం.

"బట్టలు, దీపావళికి...." ఆమె ముఖంలోకి చూస్తూ మెల్లిగా సమాధాన మిచ్చింది సుశీల.

"ఛీ! సిగ్గులేదూ చెప్పుకోటానికి? పరువూ ప్రతిష్ఠా మంట కలుపుతున్నావు. ఈ సంస్థకి నీవల్ల చెడ్డ పేరు వస్తున్నది. తోటి వారిని చెడగొట్టే ఇలాంటి ప్రేమ వ్యవహారాలు ఇక్కడ వీల్లేదు! అంతా చాలా రోజులుబట్టి చెబుతూ ఉంటే ఏమేమో అనుకున్నాను. మొదట్లో నమ్మలేకపోయాను. అయితే ఆ క్షయ రోగిని నువ్వు ప్రేమిస్తున్నావా?" కుతూహలంతో మేట్రన్ ముందుకి వంగి సుశీల ముఖంలోకి పరీక్షగా చూస్తూ వ్యంగ్యంగా అడిగింది.

సుశీల హృదయంలో ఒక్కసారి వెయ్యి మెరుపులు మెరిశాయి. కలుక్కుమంది అంతర్యం. కనుకొలుకులు నిండా నీరు చేరింది. శరీరంలో కంపన బయలుదేరింది. ఆమెలో భయంకరమైన భావ సంఘర్షణ రేగింది. ఆ వేగానికి పడి సముద్రంలో నావమాదిరి ఊగిసలాడింది. ప్రపంచం అకస్మాత్తుగా మారిపోయినట్టు, గాలి వీచక ఉక్కిరి బిక్కిరి అవుతున్నట్టు, తోటలో ఉన్న జినియా పువ్వులు పకపక నవ్వుతున్నట్లు, మూగగా ఎవరినో అర్థిస్తూ కేకవేసినట్లు అన్నింటికీ మించిన ఆ మేట్రన్ ముఖం వికారమైన రాక్షసిలా రంగులు మారుస్తున్నట్లు అనిపించింది. అన్నీ కలసి—ఆ సమయాన్ని మరింత బీభత్సంగా మార్చాయి. తనను తాను నిగ్రహించుకోలేక ఎదురుగుండా ఉన్న బల్లమీద కూర్చుంది. ఏమిటి చిత్రం? వీళ్ళందరికీ తారతమ్యాలు తెలియవా? వీళ్ళ చదువంతా బుగ్గిపాలేనా? సుశీల బుర్రలోని ఆలోచనలు స్పుత్నిక్ మించిన వేగంతో సుళ్ళు తిరుగుతున్నాయి. ఆ పరిస్థితిలోనే కొంచెం తేరుకుని సుశీల సమాధాన మిచ్చింది.

"మీ రన్నది నిజమే మేట్రన....నే నాయన్ని సంపూర్ణంగా ప్రేమిస్తున్నాను. ప్రేమించకుండా ఉండలేను."

"వాట్!" గుండు దెబ్బలాంటి ఆశించని సమాధానంతో అదిరిపడింది మేట్రన్.

"అదే నిజమయితే నీ సర్వీసు ఏమవుతుందో ఆలోచించేవా?" కొంచెం తేరుకుని కసిగా అడిగింది మేట్రన్.

"ఆలోచించేను మేట్రన్....ఇప్పుడే కాదు పురాణ యుగంనుండి మంచికి చెడే లభిస్తూంది. నేను చేస్తున్న ఒక మంచి పనివల్ల నా కిలాంటి అపవాదు వస్తుందని ముందేఊహించాను. ఏనాటికైనా అవినీతిని అణచి, నీతి ప్రపంచంలో వికసించక తప్పదు. కాని....మేట్రన్ మీరు వింటానంటే ఒక కథ చెప్తాను. దానితో కనీసం మీ ఒక్కరికైనా తృప్తిపరచగల ననుకుంటాను."

"ఊ...సరే. చెప్పు" మేట్రన్ కుర్చీలో


క్యాలెండర్లు

నాణ్యమైన ఫోటో ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు మమ్ము సంప్రదించండి. క్యాలెండరు బొమ్మలను క్యాలెండరు మాన్యుఫ్యాక్చరర్లకు, ప్రింటర్లకు ప్రత్యేక ధరలకు సప్లయి చేయుదుము.

మంచి కమీషన్‌పై పనిచేయుటకు సమర్థులైన ఏజంటులు కావలెను. వ్రాయుండి

ELITE CALENDAR CO.,
P.B. 1927, MADRAS-1

SWASTIK

వెలువడింది!

ఆంధ్రప్రభ వారపత్రిక నవలా పోటీలో రెండవ బహుమతి పొందిన నవల


ఇంద్రధనుస్సు

వల్లంపాటి వెంకటసుబ్బయ్య

వెల రు. 1-75—బుక్‌పోస్టు 20 న.పై.
రిజిస్టరు పోస్టు—70 న. పై.

అన్నపూర్ణా పబ్లిషర్సు,
ఏలూరురోడ్డు – విజయవాడ-2.

హెడన్‌సా




మూలవ్యాధుల నుండి త్వరితగతిని నిరపాయముగ నివారణ కలిగిస్తుంది

హెడన్‌సాతో స్వర్ణభస్మము పోగొట్టు మందులేవి లేవు—బిళ్ళలకు మరకకాదు.

DZ-1205 TG

కూలబడింది.

సుశీల తండ్రి గోదావరి వరదల్లో మరణించాడు. తల్లితండ్రిలేని లోటుతీర్చి అంతవరకూ సుశీలను పెంచి, కొంతవరకూ చదివించింది. విధి వక్రించింది. జీవితం పగ సాధించింది. వెలుగును చేసుకుని చీకటిని ప్రసాదించింది. చీకటినే చీలికలు చేసింది. భవిష్యత్తును ఉజ్జ్వలంగా చేసుకోవాలనుకుంది. అందుకు ప్రయత్నించి, ఈ ఆస్పత్రిలో ప్రవేశించింది సుశీల. అంతకుముందు ఎప్పుడూ రాజాబాబుని చూడలేదు. ఒక రోజు రాత్రి విపరీతమైన దగ్గుతో, స్పృహలేక బాధపడుతున్న రాజాబాబుని చూసి తగిన చికిత్స చేసింది. చాలా సేపటివరకూ అతనికి తెలివి రాలేదు. ఉండి, ఉండి, లక్ష్మీ, విజయా, బాబూ అంటూ కలవరించాడు. ముఖ్యంగా అతని రూపం మరణించిన సుశీల తండ్రిని గుర్తుకు తెచ్చింది. తన గురించి కూడా తన తండ్రి ఆఖరి దశలో ఇలాగే కలవరించి ఉంటాడు. తర్వాత తెలివి రాగానే తన హృదయం విప్పి, తన బాధ అంతా సుశీలకు చెప్పాడు. రాజాబాబు కుటుంబ పోషణకి డబ్బు లేదు. తనకు ఆస్పత్రివారు ఇచ్చిన పళ్లూ, రొట్టెలూ తను తినటం మానేసి, సుశీలచేత అవి బైట అమ్మిస్తూ ఉంటాడు. ఈ విధంగా చేరిన డబ్బులు నెల నెలా తన కుటుంబానికి పంపిస్తున్నాడు. తన కానుకగా దీపావళికి ఆ బట్టలు తన పిల్లలకు పంపమన్నాడు. ఒక అయిదు రూపాయలు మనిఆర్డర్ చెయ్యమన్నాడు. పైగా ఆ రోజు శనివారం. ఆ రోజు దాటితే సకాలంలో వారికి అందవు.

"ఈ విధంగా నేను అతనికి సహాయం చేస్తున్నాను. కాని ప్రపంచం వలభై ఏళ్ల ఒక క్షయరోగినీ, ఇరవై ఏళ్ల సుశీలనూ అనుమానిస్తున్నది. ప్రతి రోజూ ఇక్కడ వీళ్ళుచేసే వెటకారాలు నాకు తెలుసు. ఇది మొదట్లో బాధ కలిగినా, తర్వాత ఆ బాధను నిగ్రహించుకోగలిగాను. పైగా ఒక అనిర్వచనీయమైన తృప్తి కలుగుతూంది—నాతోటి మానవునకు నేను సహాయం చేయగలుగుతున్నాను కదా అని. మీరన్నట్టు నేను అతనిని సంపూర్ణంగా ప్రేమిస్తున్నాను. నా ప్రేమను మీరు అర్థం చేసుకోగలరా మేట్రన్?"

ఆమెలోని దు:ఖం, ఆవేదన ఊహాకందని హద్దును దాటిపోయాయి. కన్నీరు జలజలా రాలింది.

"పొరపాటయింది సుశీలా...నీలో ఇంత సంస్కారం ఉందని గ్రహించలేకపోయాను. ఈ లోకపు మసక కండ్లకు కనుపించని అనంతకోటి విషాద గాథలలో ఇది ఒకటి."

మేట్రన్ గొంతుక బొంగురుపోయింది. అప్రయత్నంగా కళ్ళు చెమర్చాయి. టంగ్‌మని వాచీ ఒంటిగంట కొట్టింది. పాలిపోయిన మోహంతో టేబిల్ మీద వాలిపోయింది సుశీల. ★



యమునాతీరవిహారం — చిత్రం—మేడిశెట్టి శంకరరావు (అనకాపల్లి)